తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జులై 8, 2025 | సంపుటి-1 సంచిక-208 పేజీలు-13
The Largest Readers Local Digital Daily

# మురుగునీటి సమస్యకు చెక్

## సిరి కథనానికి అధికారుల స్పందన




- బీరంగూడ శివాలయం కమాన్ వద్ద మురుగునీటి వ్యవస్థను బాగుపరచిన మున్సిపల్ షానిటేషన్ అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

2





## మెదక్ జిల్లాలో ..

# గులాబీ జెండా ఎగరాలి!

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- కాంగ్రెస్‌పై ప్రజలకు విశ్వాసం లేదు..
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాతపెట్టాలి..
- మెదక్‌లో ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి..
- వాళ్ళ సంగతి బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు..
- కేటీఆర్, హరీష్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు
- తెలంగాణ భవన్‌కు తరలివెళ్ళిన భారీ కాన్వాయ్
- మెదక్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

3

మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, మెదక్ మాజీ ము న్సిపల్ కౌన్సిలర్లు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకు లు భారీ కాన్వాయ్‌లో తెలంగాణ భవన్‌కు వెళ్ళి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ గూటికి చేరారు. కాంగ్రెస్ నేతలు జీవన్‌రావు, గంగా నరేందర్‌తోపాటు నాయ కులకు హరీష్‌రావు, కేటీఆర్ కండువాలు కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు వీరు మెదక్‌లో మాట్లాడుతూ తాము ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని, తమ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి కాంగ్రెస్‌లో ఇముడలేక తిరిగి సొంత గూటికి చేరామని చెప్పారు. గతంలో వీరిరువురు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన విషయం తెలిసిందే.

(ప్రత్యేక ప్రతినిధి / మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్)



# పరిహారం ప్రశ్నార్థకం?

## డీఎన్ఏ పరీక్షల్లో తేలినవారే అర్హులా?

- సిగాచీ మృతుల కుటుంబాల్లో ఆందోళన
- ఇప్పటి వరకు 42 మంది మృతి
- తాజాగా 70 శాంపిల్స్ సేకరణ
- ఆచూకీ లభించని 9 మందిలో ఒకరు మృతి
- మిగిలిన 8 మంది ఆచూకీ నిర్ధారణ ఎలా?

2

పటాన్ చెరువు మండలం పాశమైలారం సిగాచీ కంపెనీలో జరిగిన భారీ పేలుడులో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లింపు జాబితా తయారీలో గందరగోళం నెలకొంది. కొంతమంది మృతుల కుటుంబాలకు పరిహారం ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఉంటామని, మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వం కలిసి రూ.కోటి పరిహారం చెల్లిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా మృతుల కుటుంబాల వారు ఆసుపత్రి, ఫ్యాక్టరీ వద్ద పడిగాపులు పడుతున్నారు.

(పటాన్ చెరువు, సిరి న్యూస్)



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఇందిరా మహిళా శక్తి స్వయం ఉపాధి పథకాలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- స్వయం సహాయ సంఘంలో మహిళలు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి
- త్వరలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ పంపండి
- వ్యాపార అభివృద్ధికి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు రావాలి
- జిల్లా సమైక్య ప్రత్యేక సమావేశంలో కలెక్టర్
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

4

# పరిహారం ప్రశ్నార్ధకం!?



- డీఎన్ఏ పరీక్షల్లో తేలినవారే అర్హులా?
- సిగాచీ మృతుల కుటుంబాల్లో ఆందోళన
- ఇప్పటి వరకు 42 మంది మృతి
- తాజాగా 70 శాంపిల్స్ సేకరణ
- ఆచూకీ లభించని 9 మందిలో ఒకరు మృతి
- మిగిలిన 8 మంది ఆచూకీ నిర్ధారణ ఎలా?

**(పటాన్ చెరువు, సిరి న్యూస్)** పటాన్ చెరువు మండలం పాశమైలారం సిగాచీ కంపెనీలో జరిగిన భారీ పేలుడులో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లింపు జాబితా తయారీలో గందర గోళం నెలకొంది. కొంతమంది మృతుల కుటుంబాలకు పరిహారం ప్రశ్నార్ధకంగా మారే అవకాశాలు ఉన్నాయి. జూన్ 30న జరిగిన పేలుడు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఘటన జరిగి ఏడు రోజులు పూర్తయినా ఇంకా 8 మంది జాడ తెలి యడం లేదు. ఇప్పటి వరకు అధికారికంగా 42 మంది మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ నెల 2న సీఎం రేవంత్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి బాధి తులకు అండగా ఉంటామని, మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కంపెనీ యాజమాన్యం, ప్రభు త్వం కలిసి రూ.కోటి పరిహారం చెల్లిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా మృతుల కుటుంబాల వారు ఆసుపత్రి, ఫ్యాక్టరీ వద్ద పడిగాపులు పడుతున్నారు.

### నిబంధనలు ఇలా

సిగాచీ పేలుడు ఘటనలో లభించిన మృతదేహాల ఆధారంగానే వారి డెత్ సర్టిఫికెట్ జారీ చేస్తున్నారు. దీని ఆధారంగానే ప్రభుత్వం పరిహారం చెల్లించే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెప్పు తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కార్మికశాఖ, కంపెనీ యాజమాన్యం నుంచి ఆ రోజు కార్మికుల జాబితాను అధికారులు సేకరించారు. దీంతో 143 మంది కార్మికులు ప్రమాదం జరిగినప్పుడు ఉన్నా రని స్పష్టం చేశారు. ఇందులో ఆదివారం నాటికి 42 మంది మృతి చెందారు. ఆదివారం మరో 70 శాంపిల్లను సేకరించి డీఎన్ఏ పరీక్షలకు పంపిం చారు. అయితే ఆచూకీ తెలియని కార్మికులు మృతి చెందినట్లు నిర్ధారించే అవకాశం లేకుండా పోతుంది. మృతుల శరీర అవయవాల సేకరణ పనిలో అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ డీఎన్ఏ పరీక్షలో జాడలేని కార్మికుల మృతదేహాలు లేనిపక్షంలో వారికి పరిహారం చెల్లింపు ప్రశ్నార్ధకంగా మారే అవ కాశాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక సమాయాల్లో మాత్రమే ప్రభుత్వం జీవో జారీ చేసే అవకాశం ఉంటుంది. ఆ జీవో ఆధారంగానే పరి హారం అందిస్తారు. సిగాచీ కంపెనీలో జాడలేని మృతదేహాల నిర్ధారణ కానిపక్షంలో వారు మృతి చెందినట్లుగా నిర్ధారించలేరు. వీరికి సైతం అలాంటి ప్రత్యేక జీవో ఆధారంగా పరిహారం చెల్లిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే.

### 42 కు చేరిన మృతుల సంఖ్య

సిగాచీ ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. ఆచూకీ లభించని 9 మందిలో ఒకరు మృతి చెందినట్లుగా ఆదివారం ప్రకటించారు. ఇంకా 8 మంది జాడ తెలి యడం లేదు. శిథిలాల తొలగింపు కార్యక్రమం దాదాపుగా పూర్తయింది. అయితే మృతుల కు చెందిన ఆనవాళ్లుగానీ, శరీర భాగాలు, ఎముకలు లభిస్తే డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించవచ్చని ప్రయత్నిస్తు న్నారు. ఆదివారం సుమారు 70కి పైగా శాంపిళ్లను పరీక్షలకు పంపించారు. అలాగే ఇప్పటివరకు 36 మృతదేహాలను గుర్తించి వారి బంధువుల కు అప్పగించారు. తాజాగా మరో ఇద్దరి మృతదేహాలను డీఎ న్ఏ పరీక్షల ద్వారా గుర్తించారు. వారిలో సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ కు చెందిన దాసరి రామాంజనేయులు, మహబూ బాబాద్ కు చెందిన ఎంఅఖిల్ ఉన్నారు. అచూకీ లేని వారిలో ఎముకల ఆధారంగా డీఎన్ఏ పరీక్షల వల్ల మధ్య ప్రదేశ్ కు చెందిన చికెన్ సింగ్ గా గుర్తించారు. దీంతో మృతుల గుర్తింపు 39కి చేరింది.బాలకు పరిహారం చెల్లింపు వైపు జిల్లా యంత్రాంగం జాబితాను తయారు చేస్తోంది. ఇక్కడే అసలు సమస్య ఎదురవుతుంది. ఇంకా జాడ తెలియని వారి కుటుంబాలు ఫ్యాక్టరీ వద్ద, ఆసుపత్రుల వద్ద పడిగా పులు పడుతున్నారు.



### సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఘరానా దొంగ

(పటాన్ చెరువు, సిరి న్యూస్) సందట్లో సడెమియా అంటే ఇదేనేమో... ఓ వైపు భారీ విస్పాటనం జరిగి పదులు సంఖ్య లో మృతి చెంది కుటుంబాలు మొత్తం దుఃఖం లో మునిగి ఉన్న తరుణంలో ఓ దొంగ తన ప్రయత్నం మొదలు పెట్టాడు. బాధిత కుటుంబాలకు అందాల్సిన పరిహారాన్ని కాజేసేందుకు కేటుగాడి యత్నం చివరికి బెడసి కొట్టింది. ఒక ఆగంతుకుడు ఈ రోజు పటాన్ చెరువు ఆసుపత్రి వద్దకు వచ్చి, మనోహర్ రెడ్డి అనే కార్మికుడు ప్రమాదంలో మృతి చెందాడని పటాన్ చెరు ఆస్పత్రి వద్దకు వచ్చి వివరాలు అడిగాడు. పైగా తెలంగాణకి చెందిన ఓ ఎంపీ లెటర్ ప్యాడ్ తో ఓ లెటర్ తీసుకొచ్చి చూపాడు. కంపెనీ లిస్ట్ లో మనోహర్ రెడ్డి అనే వ్యక్తి పేరు లేకపోవడంతో అధికారులకు అనుమానం వచ్చి అజ్ఞాత వ్యక్తి వివరాలు అడగ్గా ఐదు నిమిషాల్లో వస్తానని అతను పారిపోయాడు. సీసీ కెమెరాల ద్వారా సదరు కేటుగాడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# మురుగునీటి సమస్యకు చెక్

సిరి ఎఫెక్ట్

## సిరి కథనానికి అధికారుల స్పందన

- **బీరంగూడ శివాలయం కమాన్ వద్ద మురునీటి వ్యవస్థను బాగుపరచిన మున్సిపల్ షానిటేషన్ అధికారులు**

**అమీన్ పూర్ జులై 7(సిరి న్యూస్)** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం కూడలి వద్ద మ్యాన్ హోల్ పొంగి రోజు మురుగునీరు ఏరులై పొంగుతుం డడంతో కూడలి వద్ద దుర్వాసనతో శివాల యానికి వచ్చే భక్తులు మరియు కూడలి వద్ద ఉన్న ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు , ఈ సమస్యను సిరి పత్రికలో ప్రచురించగ మున్సిపల్ అధికారులు స్పందించి, ఈరోజు సోమవారం శానిటేషన్ సిబ్బంది వచ్చి హిటాచి తో అక్కడ మ్యాన్ హోల్ మరియు పైపులను సరిచేసి అట్టి సమస్యను పరిష్కరించారు, మురుగు నీటి సమస్యను పరిష్కరించినందుకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్ సిరి పత్రిక యాజమాన్యానికి, మునిసిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లా దకరమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో పూజ చేసుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.













మెదక్ జిల్లాలో ..

# గులాబీ జెండా ఎగరాలి!

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



- కాంగ్రెస్‌పై ప్రజలకు విశ్వాసం లేదు..
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాతపెట్టాలి..
- మెదక్‌లో ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి..
- వాళ్ళ సంగతి బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు..
- కేటీఆర్, హరీష్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు
- తెలంగాణ భవన్‌కు తరలివెళ్ళిన భారీ కాన్వాయ్
- మెదక్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

(ప్రత్యేక ప్రతినిధి / మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్) మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, మెదక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు భారీ కాన్వాయ్‌లో తెలంగాణ భవన్‌కు వెళ్ళి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష◌్ రావు సమక్షంలో గులాబీ గూటికి చేరారు. కాంగ్రెస్ నేతలు జీవన్‌రావు, గంగా నరేందర్‌తోపాటు నాయకులకు హరీష్‌రావు, కేటీఆర్ కండువాలు కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు వీరు మెదక్‌లో మాట్లాడుతూ తాము ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని, తమ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి కాంగ్రెస్‌లో ఇముడలేక తిరిగి సొంత గూటికి చేరామని చెప్పారు. గతంలో వీరిరువురు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ...మెదక్‌లో ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయని, వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారన్నారు. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాతపెట్టాల్సిన సమయం వచ్చిందని, రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదన్నారు. మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని ఏ ఊరుకు వెళ్ళిన తిట్టుకుంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి సిగ్గు, శరం లేదన్నారు. రెండు లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు ఫిరాయించాడన్నారు. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ.12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండని, కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాలు కొట్టుకుంటున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలని దుయ్యబట్టారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం న్యాయమా? అని ప్రశ్నించారు. కేసీఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా అన్నారు. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు.. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డాన్సులు కూడా చేశాడని ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదని, ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదన్నారు. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారని, ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో నమ్మకం పోయిందని, గ్రామగ్రామాన ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పది నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్‌లను బీఆర్ఎస్ ఖచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు అండగా ఉంటామన్నారు. హరీష్ రావు నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుందన్నారు.

### ఆంధ్రాకు నీళ్ళు..ఢిల్లీకి నిధులు : మాజీ మంత్రి హరీష్‌రావు

ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి ఆంధ్రాకు నీళ్ళు..ఢిల్లీకి నిధులు పంపిణీ చేస్తూ పాలన సాగిస్తున్నారని బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. తెలంగాణలో 420 హామీలు, ఆరు గ్యారంటీలని చెప్పి ఢీల్లీకి మూటలు మోస్తున్నారని ఆరోపించారు. నిజం మాట్లాడే ధైర్యం రేవంత్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేదని తెలిపారు. కేసిఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయలేక మూలన పడ్డాయని, పల్లె పాలన అస్తవ్యస్థంగా మారిందన్నారు. కేసీఆర్ నాట్లకు నాట్లు మధ్య రైతుబంధు ఇస్తే, కాంగ్రెస్ ఓట్లకు ఓట్లకు మధ్య రైతు బంధు వేస్తున్నారని ఏద్దేవా చేశారు. కేసీఆర్ కరోనా ఉన్నా కష్టం ఉన్నా రైతు బంధు ఆపలేదని గుర్తు చేశారు. మెదక్ నియోజకవర్గంలో మళ్ళీ గులాబీ జెండా ఎగరాలని హరీష్‌రావు కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వాళ్ళు అందరూ తెలంగాణ ఉద్యమంలో ఉన్నవారేనని, మెదక్‌ను అన్ని విధాలుగా బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందన్నారు. రామాయంపేట డిగ్రీ కాలేజి, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజి తెచ్చుకున్నామని, ఘణపురం కాలువ ఆధునీకరణ చేసింది కేసీఆర్ కాదాని చెప్పారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు ఇప్పటికే అర్థమైందని రానున్న స్థానిక ఎన్నికల్లో మెదక్ జిల్లా పరిషత్, మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, పట్లోళ్ళ శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఇందిరా మహిళా శక్తి స్వయం ఉపాధి పథకాలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- స్వయం సహాయ సంఘంలో మహిళలు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి
- త్వరలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ పంపండి
- గత ఏడూ కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలి
- వ్యాపార అభివృద్ధికి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు రావాలి
- జిల్లా సమైక్య ప్రత్యేక సమావేశంలో కలెక్టర్
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య





**సంగారెడ్డి ప్రతినిధి, జులై 7 (సిరి న్యూస్):** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో చేపట్టిన ఉపాధి పథకాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా మహిళ సమైక్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రత్యేక జిల్లా సమైక్య సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇందిరా మహిళ క్యాంటీన్లు, పెట్రోల్ పంపు, స్వయం ఉపాధి పథకాలు విజయవంతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మహిళా సమైక్య పై, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు మహిళా సమైక్య సభ్యులు కృషి చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన వివిధ పథకాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. కొత్త ఎంటర్ప్రైజెస్ లాంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మహిళలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. వ్యాపారాల విజయ వంతంగా నడిచేందుకు వ్యాపార మెలకువలు అందించడం జరుగుతుందన్నారు. మహిళ సంఘాలు మంచి లాభాలు వచ్చే వ్యాపారాలు నిర్వహించి అభివృద్ధి చెందాలన్నారు. కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు వెళ్లాలన్నారు. మహిళా సంఘాలకు రుణాలు బ్యాంకు లింకేజీ స్వయం ఉపాధి పథకాల గ్రౌండింగ్ తదితరు అంశాలపై మాట్లాడారు. వచ్చే ఏడాది కాలంలో మహిళలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంక్షేమం కోసం స్వయం ఉపాధి పథకాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని, గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, ఈ ఏడాది కన్నా వచ్చే సంవత్సరం ఇంకా మెరుగైన అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందుకు స్వయం ఉపాధి పథకాల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలనిఅన్నారు. జిల్లాస్థాయి మండల స్థాయి గ్రామ స్థాయిలలోప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. త్వరలో జరగనున్న నియోజకవర్గ ప్రత్యేక మహిళా సమైక్య సమావేశంలో వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ , బ్యాంకు రుణాలు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం మహిళా కనీసం పదవ తరగతి చదివేల చూడాల్సిన బాధ్యత జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది పై ఉందన్నారు. ప్రస్తుతం ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నందున స్వయం సహాయ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున అడ్మిషన్ పొందేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది ఏపిఎమ్ , డీపీఎంలు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ డి ఆర్ డి ఓ జ్యోతి జిల్లా సమైక్య ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ , ఏపీఎం లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ ట్రబుల్ !

- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు
- మండిపడుతున్న కాల నీవాసులు

**వెల్దుర్తి జూలై 7, (సిరి న్యూస్):** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో వెల్దుర్తి మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు లో భాగంగా ఇండ్లు కూలిపోయిన లబ్ధిదారులకు గత ప్రభుత్వం 100 డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేసింది అప్పటినుండి వాటిలో నివాసం ఉంటున్న లబ్ధిదారులు నిరుత్సాహంగానే ఉంటున్నారు. కారణం ఏంటంటే, అట్టి డబుల్ బెడ్ రూములు ఇండ్లకు వర్షాకాలం వస్తే నడవడానికి కనీసం రోడ్లు కూడా లేవని నివాసముం టున్న లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అయినా కనీసం కాలనీలో రోడ్లు డ్రైనేజీలు బాగుపడతాయి అనుకున్నా కాలనీవాసులకు నిరాశే మిగిలింది. వర్షాకాలం మొదలైందంటే కాలనీవా సులో భయాందోళనలకు గురవుతు న్నారు, ఎందుకంటే వర్షం పడితే కాలనీ లకు నడవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని, అలాగే చీకటైతే పాములు, తేలు, తిరగడంతో చిన్న పిల్లలు ఉన్నవారు ఎక్కువ ఆందోళన చెందుతు న్నారని కాలనీవాసులు చెబుతున్నారు. అంతేకాకుండా దోమల వలన కూడా మలేరియా డెంగు వచ్చే ప్రమాదం పొంచి ఉందని అధికారులు మా మనోవేదనను గుర్తించి కాలనీ కి సంబంధించిన రోడ్డును నీరు ఆగకుండా సీసీ రోడ్డును మంజూరు చేయించి వేయించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

డబుల్ బెడ్ రూమ్ లలో సరైన సదుపా యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సిసిరోడ్లు, మురికి కాలువలు, వీధిలైట్లు, వంటి సమస్యలు కాలనీలో ఉన్నాయి. అంతేకాకుండా కనీసం గ్రామపంచాయతీ రికార్డులలో కూడా ఇట్టి ఇండ్ల నంబర్లు నమోదు చేయ కపోవడం గమనార్హం. ప్రతి వర్షాకాలం సీజన్లో ఇటువంటి ఇబ్బందులే ఎదుర్కొం టున్నామని ఎన్నోసార్లు చెప్పిన ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకో వడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# పొంచిఉన్న ప్రమాదం

- మెయిన్ రోడ్డు పక్కనే కంచలేని ట్రాన్స్ ఫార్మర్
- విద్యుత్ నియంత్రిక ఆదమరిస్తే బాటసారూలకు ప్రమాదకరం





**శివంపేట్ జులై 7 ( సిరి న్యూస్ )** శివంపేట్ మండలంలోని ఉసిరికాపల్లి నుండి వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి బిమ్లతాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శంకర్ తండాలో రోడ్డు నుండి అడుగు దూరంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ బాటసారులకు ప్రమాదకరంగా ఉంది . ఈ విద్యుత్ నియంత్రిక రహదారికి కొద్దిగా దూరంగా పెట్టి చుట్టూ రక్షణ కంచే పెట్టవలసిందిగా స్తానికులు కోరుతున్నారు. అటువైపు వెళ్లే బాటసారూలు మూగజీవులకు దగ్గర వెళ్లే ప్రమాదం సంభవించే అవకాశం కలదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుకి దూరంగా పెట్టి విద్యుత్ నియంత్రికా చుట్టూ రక్షణ కంచ ఏర్పాటు చేయాలని శంకర్ తండా వాసులు బాటసారులు కోరుతున్నారు.

## అమెరికాలో ఓ కుటుంబం
# సజీవ దహనం

- ఘటనలో నలుగురు మృతి
- కూచారం గ్రామ నివాసి కూతురు మృతి

**మనోహరాబాద్, జూలై 7(సిరి న్యూస్):** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం సజీవ దహనం అయింది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి కూతురు తేజస్విని హైదరాబాద్‌కు చెందిన వెంకట్‌కు ఇచ్చి వివాహం చేశారు. అయితే అల్లుడు, కూతురు అమెరికాలో గత ఎనిమిది సంవత్సరాలుగా అమెరికాలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో పిల్లలతో కలిసి వెకేషన్ కోసం అట్లాంటలో బంధువుల ఇంటికి కారులో వెళ్ళారు. వారం రోజుల పాటు అట్లాంటలో ఉండి డల్లాస్ వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారులో మంటలు చెలరేగి తేజస్విని, వెంకట్‌తో పాటు ఇద్దరు పిల్లలు సజీవ దహనమయ్యారు. కాగా తేజస్విని తండ్రి రవి ప్రస్తుతం కొంపల్లిలో నివాసం ఉంటున్నారు. ఈ ఘటన విషయం తెలిసి కూచారం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# దాహం తీర్చేందుకే బోర్ డ్రిల్లింగ్ పనులు

### తాజా మాజీ కౌన్సిలర్ నల్ల శివలక్ష్మీ సత్యనారాయణ గౌడ్



**సదాశివపేట. జూలై 7 (సిరి న్యూస్) :** పట్టణంలోని తొమ్మిదో వార్డు ప్రజల దాహం తీర్చేందుకే బోర్ డ్రిల్లింగ్ వేయడం జరుగుతుందని తాజా మాజీ కౌన్సిలర్ నల్ల శివ లక్ష్మీ సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం నాడు పి ఎస్ ఎం ఎల్ కాలనీలో ఒక లక్ష 60 వేల జనరల్ ఫండ్ నిధులతో బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానని ఎల్లవేళలా వార్డు ప్రజలకు అండగా ఉండి తన వంతు నిస్వార్ధ సేవలు అందిస్తామన్నారు. వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. వార్డు అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే, మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ కు వార్డ్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మొగులయ్య, శేఖర్, విజయ్ కుమార్, గౌరీ శంకర్, కృష్ణ, బక్కప్ప, కుమార్ ,జగన్, రమేష్ గౌడ్, మహేష్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నూతన ఎలక్ట్రిక్ టువీలర్ వెహికల్ షోరూమ్ ప్రారంభం

జహీరాబాద్ జూలై 7 (సిరి న్యూస్) : కేవీజిఎమ్ గ్రూప్ కి సంబందించిన యో బైక్స్ ఎలక్ట్రిక్ టువీలర్ వెహికల్ షోరూమ్ ను ప్రారంభించి, ప్రొపటర్ శ్రీనివాస్ కి శుభకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు.. జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝర సంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్,యువ నాయకులు మిథున్ రాజ్ ,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, చిన్న రెడ్డి, రాజేందర్ రెడ్డి, దీపక్,రాథోడ్ భీమ్ రావ్ నాయక్, మోహన్ చౌహన్, విజయ్ రాథోడ్ తదితరులు..



మండల కేంద్రం రాయికోడ్ తో పాట, సింగితం, హస్నాబాద్, కర్చల్, ఇందూర్, సహా తదితర గ్రామాల్లో సోమవారం మోహర్రం వేడుకలు కుల మతాలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీర్ల ఊరేగింపు వైభవంగా సాగింది. ఆయా గ్రామాల్లో పెద్దలు, యువకులు మజ్మా ఆడుతూ పాడుతూ అలరించారు. మహిళలు పీరీల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షుడు, మాజీ ఎంపీటీసీ మహంకాళి, పీ.ఏ.సీ.ఎస్.చైర్మన్ హన్మగౌండ, మాజీ ఉప సర్పంచులు సాయిపేట మల్లేశం, మునిపల్లి ప్రసాద్, నాయకులు మొగులయ్య, మాణిక్యం, బాషయ్య, నర్సింలు, బస్వరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

-రాయికోడ్, జులై 7 (సిరి న్యూస్) :



# డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు చేయొద్దు

- ప్రాంతం తర్వాతే రాజకీయాలు పార్టీలు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల రూరల్ జులై 7 (సిరి న్యూస్) :** డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు చేయొద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు డంపింగ్ యార్డ్ విషయంలో మేము మొదటి నుంచీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని డంపింగ్ యార్డ్‌ను అడ్డుకునే ప్రయత్నంలోనే ప్రజలకు సమాచారం అందిస్తున్నాం ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మద్రాసులో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది డంపింగ్ యార్డ్ విషయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాలి రాజకీయాలకు తావు లేకుండా ప్రజల హక్కులను కాపాడుకునే దిశగా సమష్టిగా పోరాటం కొనసాగించాలి అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆకుల సత్యనారాయణ పొన్నాల శ్రీనివాస్ రెడ్డి ఆంజనేయులు రవీందర్ రెడ్డి భాస్కర్ సుధాకర్ రెడ్డి బుచ్చయ్య ప్రకాష్ వినోద్ అంజయ్య శంకర్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి ప్రతీక మోహరం

**జహీరాబాద్, జూలై 7 (సిరి న్యూస్) :** జహీరాబాద్ పట్టణంలోని ఘాడిలో మోహరం వేడుకల్లో పాల్గొని జులెఫ్గర్ హుస్సేన్ భాషా పీర్లను దర్శించుకొని, దట్టిని సమర్పించడం జరిగింది.. ఈకార్యక్రమంలో కోహిర్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి.. పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు.. మాజీ ఎంపీటీసీ. అశోక్.. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు. నరేష్ గౌడ్.. కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు.. ఖాజా.. నాయిమ్ అహ్మద్.. మొయిజ్.. గౌసొద్దీన్, జనార్ధన్.. వాసీమ్.. జామీల్.. సోహెల్.. తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీ అధికారులుగా సీనియర్ టీచర్లు

- విద్యాశాఖ ఉత్తర్వులతో దుమారం
- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

కె వి రవీందర్
సిరి న్యూస్, కో ఆర్డినేటర్ ఉమ్మడి మెదక్ జిల్లా

మెదక్ వ్యాప్తంగా 802 పాఠశాలలు ఉండగా, వీటి పరిధిలో 87 వేల పైచిలుకు విద్యార్థులు చదువుకుంటున్నారు. జిల్లాలో ఉపాధ్యాయ మం జూరు పోస్టులు 4,044 కాగా, ప్రస్తుతం పనిచేస్తున్న టీచర్లు 3,521 మంది మాత్రమే. ఈ లెక్కన ఇంకా 523 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్నారు. చాలా వరకు ప్రైమరీ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న చోట రెండు, మూడు బడులకు కలిపి బోధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 10 సంవత్సరాల అనుభవం గల సీనియర్ ఎస్జీటీలను పాఠశాలల పర్యవేక్షణ కోసం నియమిస్తే ఇక బోధించేది ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. 100 మందికి ఒకరు చొప్పున ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసేందుకు పది సంవత్సరాం అనుభవం ఉన్న ప్రధానోపాధ్యా యుడు లేదా ఎస్జీటీలను నియమించాలి. అలాగే ప్రాథమికోన్నత (యూపీఎస్) పాఠశాలల తనిఖీ చేయాలి. అనలే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది.ఇలాంటి సమయంలో పిల్లలకు పాఠాలు చెప్పే సీనియర్ టీచర్లు బోధన వదిలి బదులు తనిఖీలు చేయాలనే విద్యాశాఖ నిర్ణయం దుమారం రేపుతోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయి. కోసం పదేళ్ల అనుభవం గల స్కూల్ అసిస్టెంట్లను నియమించుకోవాలి. వీరు రోజుకు ఒకటి చొప్పున మూడు మాసాల్లో 50 పాఠశాలల్లో తనిఖీలు నిర్వ హించి బోధన విధానం, విద్యార్థుల హాజరు, తదితర అంశాలపై డీఈఓకు నివేదికను అందించాల్సి ఉంటుంది. అయితే పాఠశాలల పర్యవేక్షణకు టీచర్లను ఎంపిక చేసే విధానాన్ని ఉపాధ్యాయ సం మాలు వ్యతిరేకిస్తున్నాయి. గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయుల పర్యవేక్షణలో కొనసాగే ఉన్నత పాఠ శాలలను స్కూల్ అసిస్టెంట్లతో తనిఖీలు చేయుంచడం సరికాదంటున్నారు. ఇప్పటికే ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, సీఆర్పీలు ఉండగా, పాఠాలు చెప్పే సీనియర్ ఉపాధ్యాయులను తనిఖీల కోసం కేటాయిస్తే పిల్లల చదువులు కుం టుపడతాయని పేర్కొంటున్నారు. విద్యాశాఖ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు.



## నిర్ణయం విరమించుకోవాలి

ఉపాధ్యాయులు తనిఖీల బాధ్యత నిర్వహిం చడంతో విద్యా బోధన కుంటుపడుతుంది. ఎం. ఈఓలను శాశ్వతంగా నియమించి, వారి ద్వారా తని ఖీలు చేస్తే బాగుంటుంది. వారికి సపోర్టుగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులను వినియోగించుకోవాలి.

**సుంకరి కృష్ణ మెదక్ జిల్లా పి ఆర్ టీ యు అధ్యక్షులు**




## ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయాలి

పాఠశాలల తనిఖీల కోసం ప్రత్యేకంగా టీంలను ఏర్పాటు చేయాలి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా టీచర్ల కొరత ఉంది. బోధించే ఉపాధ్యాయులను తనిఖీల కోసం కేటాయిస్తే బోధన కుంటుపడుతుంది. విద్యా శాఖ ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి.

**స్వాతి, స్కూల్ అసిస్టెంట్, గజవాడ రేగోడ్ మండలం**

# వసతి లేని గృహాలు

**దశాబ్ద కాలంగా అద్దెభవనాల్లోనే కొనసాగింపు**



- ప్రస్తుతం ఉర్దూ పాఠశాల భవనంలోకి మార్పు
- సొంత వసతి గృహం లేక ఇక్కట్లు
- ఎస్సీ బాలికల వసతి గృహానికి మోక్షమెప్పుడో..
- భవనం మంజూరైనా బేస్మెంట్ లెవెల్ లోనే ఆగిన వైనం..

**ఝరాసంగం జూలై 7 (సిరి న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపైనే దృష్టి సాధించి పేద మధ్యతరగతుల కుటుంబాల అభివృద్ధిని కోరుకుంటున్నామని చెప్పుకుంటుంది. క్షేత్రస్థాయిలో చూస్తే అందుకు విరుద్ధంగా కనిపిస్తుంది. ఝరాసంగం మండల కేంద్రంలో రెండు దశాబ్దాల క్రితం ఎస్సీ బాలికల వసతి గృహం మంజూరయింది. అప్పటి నుండి విద్యార్థులకు స్వాంత భవనం లేదు. దీంతో ప్రతి నెల అద్దె చెల్లిస్తూ అర కొర వసతులు కలిగిన అద్దె భవనంలో విద్యను కొన్ని సంవత్సరాలు కొనసాగిస్తున్నారు. పలుమార్లు స్థానిక ప్రజా ప్రతినిధులను, అధికారులను సొంత భవన నిర్మాణం విషయంలో మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు.

## పునాది స్థాయిలోనే ఆగిన ఎస్సీ బాలికల వసతి గృహ భవనం

రెండు దశాబ్దాలుగా అనేక అవస్థలు పడుతూ అద్దె భవనాలలో కొనసాగుతున్న ఎస్సీ బాలికల వసతిగృహానికి ఎట్టకేలకు గత 13 సంవత్సరాల క్రితం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల నిధులతో సొంత భవన నిర్మాణనికి మంజూరైంది. దీంతో అప్పట్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఆ సంతోషం కొన్నాళ్ల కలగానే మిగిలిపోయింది. అప్పట్లో వసతి గృహ నిర్మాణానికి మంజూరైన నిధులు చాలక పోవడంతో ఆ నిర్మాణం బేస్మెంట్ వరకే పూర్తి చేసుకొని అసంపూర్ణంగా ఆగిపోయింది. తర్వాత మరిన్ని నిధులకై ఎవరు ప్రయత్నం చేయకపోవడంతో విద్యార్థినిల అవస్థలు షరామామూలే అయ్యాయి.

## సొంత భవనం లేక వివిధ భవనాలకు మార్పు

బాలికల వసతిగృహానికి సొంత భవనం లేక కొన్ని సంవత్సరాలు పాత ఎంపీడీవో కార్యాలయంలో సాగించారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు అద్దె భవనాలలో కొనసాగించారు. తదనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొన్నాళ్లు ప్రస్తుతం ఉర్దూ మీడియం పాఠశాలలోకి మార్చారు. ఇలా మార్పులు చేసుకుంటూ పోతున్నారే తప్ప సొంత భవన నిర్మాణానికి ఎవరు చొరవ తీసుకోకపోవడం లేదు. దీంతో విద్యార్థినిలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ భవనంలో కొనసాగించడంలో సరైన వసతులు అనగా విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు లేక విద్యార్థినిలు అవస్థలు పడుతున్నారు.

## సొంత భవన నిర్మాణానికి చొరవ తీసుకోవాలి

బాలికల వసతి గృహానికి సొంత భవన నిర్మాణనికి మంజూరై నిధుల లేమితో పునాదుల స్థాయిలోనే ఆగిపోయిన భవనానికి నిధులు మంజూరు చేసేలా స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని వసతి గృహం బాలికలు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



**చంద్రమ్మ ఎస్సీ వసతి గృహం సంక్షేమ అధికారి**

సొంత భవనం లేక బాలికలకు కొంత ఇబ్బంది కలుగుతున్న మాట వాస్తవమేనని ఇప్పటికి మంజూరై పునాదుల దశలో ఆగిపోయిన భవనానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా పై అధికారులకు ఆర్జీ పెట్టుకున్నాం.



# కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

- పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- పదేళ్లలో జరగని అభివృద్ధిని 18 నెలల్లో పూర్తిచేసి చూపాం
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ ప్రతినిధి,మెదక్ టౌన్ జులై 7 (సిరి న్యూస్) :** కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డల పాలిట వరమని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం నాడు హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మండల పరిధిలో 25 లబ్ధిదారుల కుటుంబాల పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గత పాలకుల దశబ్ధ కాల హయాంలో అభివృద్ధి కుంటుపడిందని, అందుకే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం నెలకొల్పారని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన సేవా కార్యక్రమాలను గత పాలకులు తామే చేసామని ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఏ ఒక్క పథకం కూడా లబ్ధిదారులకు అందలేదని విమర్శించారు. గత ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల అమ్మవారి గుడికి ఒక్కసారి కూడా వచ్చిన పాపాన పోలేదని అన్నారు. తమ పాలనలో ఏడుపాయల అమ్మవారి ఆలయంతో పాటు మెదక్ చర్చి అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడి 18 నెలల్లోనే మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలు ప్రజల సేవా సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారని, సన్న బియ్యం ఇస్తూనే రాష్ట్రవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడంతో పాటు రైతుభరోసా, రైతు బీమా, సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యమాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సింధు రేణుక తో పాటు సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను సల్లంగ చూడు తల్లి

- ఆత్మ లింగేశ్వర స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**పెద్దశంకరంపేట జూలై 7 (సిరి న్యూస్):** పెద్ద కరంపేట మండల పరిధిలోని గల గొట్టుముక్కల లోని ఆత్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆత్మ లింగేశ్వర స్వామికి అభిషేకాలు పూజలు చేసి ప్రజలందరూ బాగుండాలని ఆ దేవదేవుని వేడుకున్నారు అలాగే మాజీ ఎంపిటిసి బోన్ల దత్తు కూతురు అమ్ము పుట్టినరోజు సందర్భంగా చిన్నారికి శుభాశీస్సులు అందించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాలొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, గొట్టి ముక్కుల మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్, బూత్కూరి సుభాష్, చంద్రకాంత్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆందోళన

- శీలం సుభాష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



**రామాయంపేట జూలై 7 (సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలోని మల్లికార్జున పెద్దమ్మ దేవాలయాలతో పాటు బీడీ కార్మికులకు అమ్మిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘం ముదిరాజ్ సంఘం బీడీ కార్మికులు కదం తొక్కారు. సోమవారం దుర్గమ్మ గుడి నుండి పెద్ద ఎత్తున వందలాదిమంది బైక్ ర్యాలీ చేపట్టారు. శీలం సుభాష్ రెడ్డి దేవాలయాలకు సంబంధించిన భూమిని చూపించి మున్సిపల్ కార్యాలయంలో పొందిన అక్రమ అనుమతులను రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు. అక్కడినుండి తాసిల్దార్ కార్యాలయం చేరుకుని ధర్నాకు దిగారు. శీలం సుభాష్ రెడ్డి అనే వ్యక్తి 1597 సర్వే నెంబర్లలో అమ్మిన భూములకు తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని బీడీ కార్మికులు ప్రభుత్వం నుండి పట్టాలు పొందిన వారిని బెదిరింపులకు గురిచేస్తూ లక్షలది రూపాయలు తీసుకుంటూ ప్రభుత్వం అందజేసిన పట్టా భూములకు రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో సుభాష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ బాలరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ముదిరాజ్ సంఘం నాయకులతోపాటు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జీవోను రద్దు చేయాలి


- తహసీల్దార్ కమలాద్రికి వినతి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి



**శివంపేట్, జూలై 7 (సిరి న్యూస్) :** పని గంటల పెంపు జీవో 282ను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పని గంటల పెంపు జీవో నెంబర్ 282 రద్దు చేయాలని శివ్వంపేట తహశీల్దార్ కమలాద్రి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ దుకాణములు మరియు స్థాపనాల చట్టం 1988లో సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5న జీవో నెంబర్ 282ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీని ద్వారా 10 దినాన్ని చట్టబద్ధం చేసిందని అన్నారు. ఈ జీవో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు లాభాల కోసమే ఉద్దేశించబడిందని అన్నారు. ఈ జీవో అమలు అయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అయిన మండిపడ్డారు. జీవోలో 10 గంటల పని దినం అని చెబుతూ వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నది. అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలకు మించకుండా ఉండాలని తెలిపిందనీ అన్నారు. ఈ జీవో ద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్న తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలకు చేకూర్చదని అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి అమలు చేస్తున్న సందర్భంలో లేబర్ కోడ్ లో ప్రతిపాదించిన పది గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సైదమ్మ ఆగమయ్య అశోక్ పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలపై నిర్లక్ష్యం

- నాడు ఉన్నత లక్ష్యంతో ప్రారంభం
- నేడు చిన్న చూపుతో నిర్లక్ష్యం



**నార్సింగి, జులై 7 (సిరి న్యూస్):** దేశ భవిష్యత్తు యువత పై ఆధార పడి ఉంటుందని, భవిష్యత్ తరాలు దేహ దారుఢ్యం, మానసిక ఉల్లాసం తో ఎదగడానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని, క్రీడల వల్ల యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలంగా విశ్వసించారు. రాష్ట్ర యువకులకు క్రీడలు, వ్యాయామం పై మక్కువ ఏర్పడాలని, తద్వారా యువత ఆరోగ్యంగా ఎదగాలని జూన్ 2, 2022 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవం సందర్భంగా గ్రామాలలో అందుబాటులో ఉన్న స్థలాలలో ఉపాధి హామీ నిధులతో ప్రతిష్ఠాత్మకంగా "తెలంగాణ క్రీడా ప్రాంగణం" లను ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల లోనూ అక్కడి పాఠశాలల ఆవరణలో, ఇతర స్థలాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసారు. క్రీడా ప్రాంగణాల్లో అన్ని వయస్సుల వారికి ఉపయోగపడేలా అన్ని రకాల క్రీడా సామగ్రులతో పాటు పిల్లల ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేశారు. ఖో ఖో, కబడ్డీ, వాలి బాల్, లాంగ్ జంప్ లతో పాటు వ్యాయామం కోసం సింగల్, డబల్ బార్ లను ఏర్పాటు చేసారు. యువకులు సైతం వాటిని సద్వినియోగ పరుచు కుంటూ ఎంతో ఉత్సాహంతో వ్యాయామాలు చేస్తూ, ఆటలు ఆడుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకున్నారు. ఒకప్పుడు ఆట వస్తువులతో, క్రీడాకారుల తో వెలుగు వెలిగిన క్రీడా ప్రాంగణాలు ఇప్పుడు సరైన వసతులు, ఆట వస్తువులు లేక వెలవెల బోతున్నాయి. ఏ ప్రభుత్వమైనా ఏదేని ప్రజా సంక్షేమ పథకం ప్రవేశ పెట్టినప్పుడు అది సత్ఫలితాలను అందిస్తుంటే దానిని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత, మారిన ప్రభుత్వం పై ఉంటుంది. ఉన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రారంభించి, సత్ఫలితాలను సాధించిన క్రీడా ప్రాంగణాల పై ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఎంత వరకు సమంజసం అన్న ప్రశ్న ప్రజలలో ముఖ్యంగా యువకులలో ఉత్పన్నమవుతుంది. దేశ భవిష్యత్తు యువత పై ఆధార పడి ఉంటుందన్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని, యువత ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, ఎదుగుదల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల పై దృష్టి సారించాలని మండల యువకులు, ప్రజలు కోరుతున్నారు. ఆటల కోసం అవసరమైన క్రీడా సామగ్రి, అన్ని వసతులు ఏర్పాటు చేయాలని క్రీడా ప్రాంగణాలకు పూర్వ వైభవం చేకూర్చాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.







# గుడిసెలు, మట్టి రోడ్డు లేని నార్సింగి నిర్మాణమే లక్ష్యం

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి




**నార్సింగి, జులై 7 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో నార్సింగి చరిత్ర లోనే ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏడాదిన్నర లోపే ఏక కాలంలో 96 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, గుడిసె లేని నార్సింగి తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకు మాట్లాడుతూ గత పది సంవత్సర కాలంలో ప్రజా ప్రతినిధులు పట్టణ కేంద్రాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలకడం తప్ప, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర లోనే పట్టణ కేంద్రానికి కోటి రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు జరిగిందని, ఎస్సి సబ్ ప్లాన్ లో మరో 76 లక్షల కోసం ప్రతిపాదన చేశామని తెలిపారు. రాబోవు డిసెంబర్, జనవరి వరకు సీసీ రోడ్లు నిర్మించి మట్టి రోడ్డు లేని నార్సింగి గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని, అనతి కాలంలోనే రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, దొడ్డు బియ్యం తినలేక అవస్థలు పడుతున్న పేదలకు సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినేలా సన్న బియ్యం సరఫరా లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. ఇంకా మూడున్నర ఏండ్ల పాలన లో ఇంకా అభివృద్ధి జరుగుతుందని, ఇలాంటి ప్రజా ప్రభుత్వాన్ని ఎల్లకాలం అధికారంలో ఉంచాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ కే పట్టం కట్టాలని కోరారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ మండల అధ్యక్షుడు గుర్రాల సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బక్కన్న గారి సంపత్ రెడ్డి, అంచనూరి రాజేష్, కేశవులు, రుక్మొద్దీన్, బాచి స్వామి, శ్రీధర్ రెడ్డి, శంకర్ నాయక్, ప్రభాకర్, జహీర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి

*ప్రజావాణికి 46 ఫిర్యాదులు*

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 7 (సిరి న్యూస్) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతగా నిర్మించుకోవాలి

*గ్రంథాలయ చైర్మన్ అంజయ్య*

**రాయికోడ్, జులై 7 (సిరి న్యూస్) :** పేద ప్రజల సంక్షేమమే ధ్యాయంగా ఇల్లు లేని కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. నాగ్వార్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. అంతకు ముందు నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి, ఇళ్లను లబ్దిదారులు నాణ్యత గా నిర్మించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యాయంగా పనిచేస్తుందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక కృషి తో రాయికోడ్ మండలం అభివృద్ధి వైపు పరుగెడుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్త కునదొడ్డి దావీదు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఆయనను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అన్ని విధాలా ఆరోగ్యం మెరుగుపడేందుకు మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మంచి వైద్యం అందేలా కృషి చేస్తామన్నారు. భగవంతుడి దయ తో త్వరగా కోలుకోవాలని కోరారు.



# పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలి

- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- పెండింగ్‌లోని 4 విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలి
- టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు యాదగిరి



**మెదక్ టౌన్ జూలై 7 (సిరి న్యూస్) :** ఉపాధ్యాయ భవనం లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మెదక్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు యాదగిరి అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ఇంటర్ విద్యను స్కూల్ ఎడ్యుకేషన్ లోకి మార్చి, అర్హత కల ఉపాధ్యాయులకు ప్రోమోషన్ల ను కల్పించాలని, విద్యా శాఖలో ఇంచార్జీ ల స్థానంలో రెగ్యులర్ డీఈవో, ఎంఇఓ లను నియమించాలని డిమాండ్ చేశారు. ఖాళీలుగా ఉన్న అన్ని కాడర్ల పోస్టుల ను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని,జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ఒక రెగ్యులర్ ఉపన్యాసకుడు లేకుండా ఉండడం తద్వారా ఉపాధ్యాయ శిక్షణ పూర్తిగా ధ్వంసం అయిందని వెంటనే రెగ్యులర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత 3 సంవత్సరాల కాలం పాటు పెండింగ్ లో ఉన్న మెడికల్,భవిష్య నిధి చెల్లింపులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏ పి టి ఎఫ్ ఆధ్వర్యంలో రైతుల ఆత్మహత్యల నివారణ కొరకు కృషి చేసే విధంగా ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మ హత్యల నివారణ కొరకు దీర్ఘ కాలిక ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపును ఇచ్చారు. ఉపాధ్యాయుల, విద్యా రంగ సంక్షేమానికి టిపిటిఎఫ్ కట్టుబడి ఉందని అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నగదు రహిత వైద్య విధాన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతీ తరగతి కి ఒక ఉపాధ్యా యుని నియమించాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని, గత 15 సంవత్సరాల కాలంలో పట్టణీకరణ పెరగడం వలన పట్టణ ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని దానికి అనుగుణంగా మెదక్,తూప్రాన్, నర్సాపూర్ ప్రాంతాలలో నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి,గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, నసీరుద్దీన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరా లాల్,రాజేంద్ర ప్రసాద్, సంగీత ,అల్వాల రమేష్, నజీరోద్దీన్ పాల్గొన్నారు.

## ప్రజావాణిని వినియోగించుకోండి

- తహసీల్దార్ మాలతి



**చిన్నశంకరంపేట జులై 7 (సిరి న్యూస్) :** ప్రజలకు ఉపయోగపడే ప్రజావాణి ప్రజలు ఉపయోగించుకోవాలని చిన్న శంకరంపేట నూతన తహసిల్దార్ మాలతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలోని తన చాంబర్లో తెలిపారు. చిన్న శంకరంపేట ప్రజలు మెదక్ కు వెళ్లి సమస్యలు జిల్లా కలెక్టర్ కు వినియోగించే అందుకు వెళ్లకుండా తమ మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజావాణి ఏర్పాటు చేసిందని ప్రజలు సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ ప్రజావాణికి 11 శాఖల అధికారులు పాల్గొంటారని ఏ శాఖకు చెందిన ఫిర్యాదులు ఆ శాఖతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## పంటల బీమా అమలు చేసి
# రైతులను రక్షించాలి



**శివంపేట్ జూలై 7 ( సిరి న్యూస్) :** తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరఫున జిల్లా కలెక్టర్ ను కలిసి అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుల విన్నపాన్ని మన్నించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకమును తక్షణమే అమలుపరిచి రైతులను ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు .తెలంగాణ రైతు రక్షణ కమిటీ తరపున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముల మైసయ్య యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం, కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్, మిరియాల చంద్రశేఖర్ ,కార్యవర్గ సభ్యులు లంబ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రుక్మిణి విఠలేశ్వర కల్యాణ ఉత్సవాలు



**పెద్దశంకరంపేట, జులై 7 (సిరి న్యూస్) :** పెద్దశంకరంపేట పట్టణంలోని విఠలేశ్వర ఆలయంలో విఠలేశ్వర కళ్యాణ ఉత్సవాలు రెండో రోజు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం అలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేదబ్రాహ్మణ పండితులు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం విఠలేశ్వర స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహిళలు మంగళహారతుల 'తో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు సంగమేశ్వర్, మహేష్ శర్మ, ఆలయ కమిటీ భాధ్యులు తదితరులున్నారు.





# తిరుగులేని నేతగా ఎమ్మెల్యే రోహిత్ రావు

- పార్టీలకు అతీతంగా కలిపి పోతున్న వైనం
- అభివృద్ధి ధ్యేయంగా పర్యటనలు
- తుతూ మంత్రంగా కాకుండా అభివృద్ధి పనులు ఉంటేనే పర్యటనలు

## తనదైన శైలిలో అభివృద్ధి పనులు

**మొదటినుంచి దూకుడు శైలిలో అభివృద్ధి...**

ఎమ్మెల్యే రోహిత్ రావు మొదటి నుంచి అభివృద్ధి విషయంలో కరాకండిగా వ్యవహరించడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు తాను కూడా చెప్పడం కాదు చేతల్లో చూపిస్తామని మొదటి నుండి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. అదే తరహాలో అభివృద్ధి పనుల సైతం చకచ కాగా చేయడం జరుగుతుంది. మెదక్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పనులు కూడా వేగవంతంగా జరగడంలో తనదైన పాత్ర పోషించడం జరుగుతుంది. ఇందులో ఏలాంటి సందేహం లేదు. ప్రజల నుండి కూడా యువ ఎమ్మెల్యే రోహిత్ రావు పనితీరు పట్ల అభినందనలు వెల్లువెత్తడం జరుగుతుంది.

**రామాయంపేట జూలై 7 (సిరి న్యూస్):** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ తనదైన శైలిలో అభివృద్ధి పనులు చేస్తూ మెదక్ నియోజకవర్గంలో తిరుగులేని నేతగా గుర్తింపు పొందుతున్నారు. నియోజకవర్గం లో ఏ మండలంలో చూసిన పర్యటనలు చేస్తున్న కేవలం అభివృద్ధి పనుల కోసమే రావడం జరుగుతుంది. తూతూ మంత్రంగా కాకుండా అభివృద్ధి పనులతో పాటు పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలకి హాజరు కావడం జరుగుతుంది. గతంలో ఎన్నడు లేనివిధంగా మెదక్, హవేలి ఘనపూర్, చిన్న శంకరంపేట, రామయంపేట, నిజాంపేట మండలాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పనులు సైతం ప్రారంభించేలా తనదైన శైలిలో కృషి చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరగడం పట్ల ప్రతిపక్షాలు సైతం ఏమి మాట్లాడే స్థితిలో ఉన్నాయి.



**నియోజకవర్గ అభివృద్ధి మా ధ్యేయం. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు.** మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తోపాటు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుంది. గత ప్రభుత్వాలయంలో నిర్లక్ష్యానికి గురైన కార్యక్రమాలను పునరావృద్ధి చేయడంతో పాటు కొత్త కొత్త అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం పనులు ప్రారంభించడం జరుగుతుంది. నియోజకవర్గం లో ప్రజల నుండి కూడా మంచి స్పందన లభిస్తోంది. స్వచ్ఛందంగా ప్రజలు సైతం ప్రభుత్వానికి ఎమ్మెల్యే రోహిత్ రావుకు కృతజ్ఞతలు చెప్పడం జరుగుతుంది. సాధ్యమైనంత వరకు అభివృద్ధి పనులు వేగవంతం చేసి నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రంలో లేని విధంగా ముందంజ లో ఉంచడానికి కృషి చేస్తాం.

# అక్రమ రిజిస్ట్రేషన్లలపై ఆందోళన

- శీలం సుభాష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**రామాయంపేట జూలై 7 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలోని మల్లికార్జున పెద్దమ్మ దేవాలయాలతో పాటు బీడీ కార్మికులకు అమ్మిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘం ముదిరాజ్ సంఘం బీడీ కార్మికులు కదం తొక్కారు. సోమవారం దుర్గమ్మ గుడి నుండి పెద్ద ఎత్తున వందలాదిమంది బైక్ ర్యాలీ చేపట్టారు. శీలం సుభాష్ రెడ్డి దేవాలయాలకు సంబంధించిన భూమిని చూపించి మున్సిపల్ కార్యాలయంలో పొందిన అక్రమ అనుమతులను రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు. అక్కడినుండి తాసిల్దార్ కార్యాలయం చేరుకుని ధర్నాకు దిగారు. శీలం సుభాష్ రెడ్డి అనే వ్యక్తి 1597 సర్వే నెంబర్లలో అమ్మిన భూములకు తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని బీడీ కార్మికులు ప్రభుత్వం నుండి పట్టాలు పొందిన వారిని బెదిరింపులకు గురిచేస్తూ లక్షలది రూపాయలు తీసుకుంటూ ప్రభుత్వం అందజేసిన పట్టా భూములకు రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.



అనంతరం పోలీస్ స్టేషన్లో సుభాష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ బాలరాజుకు ఫిర్యాదు చేశారు.

యాదవ సంఘం ముదిరాజ్ సంఘం నాయకులతో పాటు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవో 282ను రద్దు చేయాలి

- మేడే స్ఫూర్తికి విఘాతం కల్పించే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి
- మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పని గంటల
- 282 జీఓను వెంటనే రద్దు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వపై పోరు తప్పదు
- కార్మిక సంఘాల నాయకుల డిమాండ్



**సిద్దిపేట అర్బన్, జులై 7 (సిరి న్యూస్) :** 8గంటల పని నుండి 10 గంటలకు పెంచుతూ తెచ్చిన జీవో నెంబర్ 282 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల జిల్లా నాయకులు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, బి ఆర్ టి యు రాష్ట కార్యదర్శి మంచే నర్సింహులు, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదారి మల్లేశంలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 5. 7.2025వ తేదీ నాడు జీవో నెంబర్ 282 తెస్తూ ఎనిమిది గంటల పనిని 10గంటలకు వాణిజ్య సముదాయంలో కార్మికులు పనిచేయాలని సర్కులర్ జారీ చేయడం జరిగింది. అట్టి సర్కులర్ కాపీలను సిద్దిపేట జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో దగ్గం చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 1886లో కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కావాలని పోరాటం చేసి ఎందరో ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా వచ్చినటువంటి ఎనిమిది గంటల పని చట్టం నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుపరిచి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుపరిచి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నాటి బానిస వ్యవస్థ ను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మలిచేందు కు తీవ్రమైన ప్రయత్నం చేస్తుంది అని అన్నారు. నాటి 29 రకాల చట్టాలను తిరిగి తీసుకురావడానికి ఒకవైపు కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె సిద్ధమవుతుంటే నేడు రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో పాలన నిర్వహిస్తున్నమని చెప్పి నేడు కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేసే విధంగా పని గంటల్లో మార్పు చేసి 8 గంటల నుండి 10 గంటల వరకు కార్మికులు పనిచేయాలని కోరుతూ 282వ జీవో నోటిఫికేషన్ ఇవ్వడం మోడీ విధానాలకు వత్తాసు పాలకడమే అని అన్నారు. నాడు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని మేడే స్ఫూర్తి కి విగాథం కలిగించే పద్ధతిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వ విధానం ఉందని అన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అనుబంధ కార్మిక యూనియన్ ఐ ఎన్ టి యు సి సమ్మెలో ఉండగానే మరోవైపు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైనటువంటి వైఖరి తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ద్వందనీతికి నిదర్శనం అని వారన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి ఎనిమిది గంటల పని నుండి పది గంటలకు పెంచేటువంటి జీవన వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం కన్నెర్ర చేసి పోరాటాలకు సన్నద్ధమవుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ జీవో కాపీ దగ్గం చేసిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్, బి ఆర్ టి యు జిల్లా కార్యదర్శి బండారి నరసింహులు బి ఆర్ టి యు నాయకులు శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి శశిధర్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఆలేటి యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా బాధ్యులు దాసరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం




**చేగుంట జూలై 7 (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడుతూ గౌరవ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాలు ద్వారా సకల జనులకు మేలు చేశారని ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం ఇలా సమాజానికి సేవ చేయడం సమాజంకు అండగా ఉండడం ద్వారా వర్గీకరణ సాధించామని పేర్కొన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి మాదిగ, కోషాధికారి బక్క సాయి బాబా మాదిగ, ఖాజీపూర్ వెంకన్న మాదిగ, శంకర్ మాదిగ, లీలా రాములు, చిన్న ఎల్లం మాదిగ, జిల్లా నాయకులు వరిగంట అశోక్ మాదిగ, శీను మాదిగ,మాదిగ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన రవాణా శాఖ సేవలు

- వాహనదారులు సకాలంలో టాక్స్ లు చెల్లించాలి
- ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తాం
- మధ్యవర్తులను ఆశ్రయించొద్దు
- నేరుగా సేవలు పొందాలి
- మెదక్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ రవాణా శాఖ అధికారి వెంకటరమణ



**సిద్దిపేట, జులై 7 (సిరిన్యూస్) :** రవాణా శాఖ పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని మెదక్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ రవాణా శాఖ అధికారి వెంకటరమణ అన్నారు. సోమవారం సిద్దిపేట రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రజలు రవాణా శాఖ కార్యాలయానికి వచ్చి సేవలను పొందాలన్నారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ కింద స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామన్నారు. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో ఎక్కువ మందిని ఎక్కిస్తే శాఖ పరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ఆయన వెంట జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఏవో నజీర్ తదితరులు ఉన్నారు.



# పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం




**మెదక్ టౌన్ జులై 7 (సిరి న్యూస్) :** పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం ప్రధాన కార్యదర్శి సౌమ్య నాయక్ అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది. పి ఆర్ టి యు టి.యస్ మెదక్ జిల్లా అధ్యక్షుని విషయంలో రాష్ట్ర శాఖ తీసుకున్న నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటామని, అదేవిధంగా 15 మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కూడా దానిని ఏకవాక్య తీర్మానంతో హర్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతము టీచర్ లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించడం జరిగింది. ముఖ్యంగా పెండింగ్ బిల్లులు సకాలంలో రావడానికి, బీఈడీ అర్హత గల వారికి కచ్చితంగా వచ్చే ఎల్ ఎఫ్ ఎల్ ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని మరియు బకాయిలను తొందరగా ఇప్పించాలని రాష్ట్ర శాఖను కోరమన్నారు. సభ్యత నమోదు కూడా పూర్తి చేయాలని రాష్ట్ర శాఖ ఆదేశించిందనీ, తొందర్లోనే రాష్ట్ర శాఖ నిర్ణయాన్ని పూర్తి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రమోషన్లు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏది?

- **417 మంది అర్హులకు గాను 12 మందికే డబ్బులు జమ**
- **ఉపాధి హామీ కూలీలకు తప్పని చూపులు**

**దౌల్తాబాద్, జూలై 7 (సిరి న్యూస్) :** రైతు భరోసాకు ఉపాధి కూలీలు ఎదురు చూస్తున్నారు.ఆసరాగా ఉంటుందని ఆశించినప్పటికీ నిరాశే ఎదురవుతుంది. ప్రభుత్వం ప్రతి కూలీకి ఏటా 12వేలు ఇస్తామని ప్రకటించింది. కానీ ఆదర్శ గ్రామం కోనాయిపల్లి లో 12 మందికి మాత్రమే ఇచ్చింది. మిగతా వారు ఎప్పుడెప్పుడా? అని ఎదురుచూస్తున్నారు. మండలంలో 417 మందిని ప్రభుత్వం అర్హులుగా గుర్తించింది. భూమిలేని నిరుపేద ఉపాధి కూలీలకు ఆర్థికసాయం అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది. అందుకు ప్రభుత్వం 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ ఏడాది జనవరి 26న ప్రభుత్వం ప్రారంభించిన ఈపథకం నిధుల కొరతతో ముందుకు సాగడం లేదు. 2023-24 సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పనిచేసిన సొంత భూమిలేని కూలీలకు రూ.6 వేల చొప్పున రెండు విడతల్లో ఏడాదికి రూ.12 వేలు అందించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అంతేకాదు ప్రభుత్వం పథకానికి సంబంధించిన మార్గదర్శకాల్లో పేర్కొంది. అయితే, మండల వ్యాప్తంగా ఒకేసారి కాకుండా ఒక గ్రామాన్ని మాత్రమే పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. ఈ ఏడాది ఎంపిక చేసిన గ్రామంలో 12 మందికి రూ.6 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.ఆ తర్వాత నుంచి నిధులు ఖాతాల్లో జమకాలేదని పలువురు పేర్కొంటున్నారు.




# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- **ఎస్సై గంగధర అరుణ్ కుమార్**



**దౌల్తాబాద్, జూలై 7(సిరి న్యూస్):** ఎస్సైగా గంగధర అరుణ్ కుమార్ సోమవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీరామ్ ప్రేమ్ దీప్ బదిలీపై గజ్వేల్ పోలీస్ స్టేషన్కు వెళ్లారు. దుబ్బాక పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్సైగా విధులు నిర్వహించిన అరుణ్ కుమార్ దౌల్తాబాద్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అరుణ్ కుమార్ ను వివిధ పార్టీల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతల కోసం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నాయకులు.ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న పోలీస్ స్టేషన్కు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# విత్తనాలు ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

- **దుబ్బాక ఏడీఏ కాంపాటి మల్లయ్య**



**దౌల్తాబాద్, జూలై 7 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని పలు ఎరువుల,విత్తన దుకాణాలను దుబ్బాక డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కాంపాటి మల్లయ్య సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ డీలరు పీవోవైస్ మిషన్ ద్వారా ఎరువులను అమ్మాలన్నారు. లైసెన్సు,స్టాక్ బోర్డు, ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు. విత్తన అమ్మకాలను రైతు వారీగా రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ ఉన్నారు.

## మత సామరస్యానికి
# ప్రతీక మొహర్రం

**ఝరాసంగం, జూలై 7 (సిరి న్యూస్) :** తెలంగాణలో మొహర్రాన్ని పీర్ల పండుగగా హిందూ, ముస్లింలు కుల, మత భేదం లేకుండా కలిసి జరుపుకోవడం మత సామరస్యానికి ప్రతీకనీ ఇలాంటి ఉత్సవాల ద్వారా ఐక్యత, సోదర భావం పెంపొందుతుందనీ ప్రతి పండుగ మన సంస్కృతిలో అద్భుతమైన విలువను కలిగి ఉందని మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పటేల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో నిర్వహిస్తున్న మొహర్రం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పీర్ల చావిడీల వద్ద పీర్లకు పూలు, దట్టిలు, కుడకలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాజీ సిడిసి చైర్మన్ కు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.గ్రామంలోని ప్రధాన వీధుల్లో పీర్లను ఊరేగించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చుట్టూ ప్రక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వైభవాన్ని ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఝరాసంగం సొసైటీ చైర్మన్ గౌస్మియా, మాజీ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, బిఆర్ఎస్ ఝరాసంగం పట్టణ అధ్యక్షులు ఇజాజ్ బాబా, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాబుమియా, మాజీ ఎంపిటీసీ విజయేందర్ రెడ్డి, శుభాసరావు పటేల్, కిషోర్, నందు మహారాజ్, దయాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్, రాజు, వీరన్న వీర్శెట్టి పటేల్,గుండప్ప, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్సీని అమలు చేయాలి

- **తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు**

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 7 (సిరి న్యూస్) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సంగారెడ్డి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు గారు మాట్లాడుతూ ప్రభుత్వము 2023 నుండి రావాల్సిన పిఆర్సిని వెంటనే కమిషన్ నుండి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐదు డి.ఏ లు పెండింగ్ లో ఉండడం అనేది చాలా బాధాకరమైన అంశమని వెంటనే డి.ఎ లు కూడా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. జేఏసీ లో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన మేరకు ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులను కేంద్ర ప్రభుత్వం(సి జి హెచ్ ఎస్) మాదిరిగా అమలు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలము జీతం చెల్లించి మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, సుధాకర్ రాష్ట్ర సహ కోశాధికారి భాస్కర్ దేశ్,పూర్వ ప్రధాన కార్యదర్శి అడివప్ప కంది మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, తుకారాం జిల్లా బాధ్యులు పెంట్యానాయక్, శేఖర్, నవీన్ కుమార్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ చరిత్రలో చారిత్రాత్మక ఉద్యమం దండోరా

• డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి, రచయిత



**జహీరాబాద్, జూలై 7 (సిరి న్యూస్) :** జహీరాబాద్ పట్టణ కేంద్రంగా అబ్రహం మాదిగ సమన్వయంతో, ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక రాభసా గృహం నందు ఏర్పాటు చేసిన వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రముఖ కవి, రచయిత డప్పోల్ల రమేష్,కే. మాణిక్ రావ్ గారు శాసనసభ్యులు జహీరాబాద్ గారు,వై నరోత్తం ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ గారు, మాట్లాడుతూ భారతీయ సామాజిక ఉద్యమాల చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం చారిత్రాత్మ కమైనదనీ, సామాజిక విప్లవాల సూర్యుడుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ యుగ పురుషుడుగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు. మాదిగ జాతికి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో నిలిచిపోయారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. వృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు. వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు కావడంతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్, సిపిఐ, యంఐయం, డిఎస్పి పార్టీ నాయకులకు సన్మానీచడం జరిగింది. నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువత జిల్లా అధ్యక్షులు, రాందాస్ మాజీ జడ్పీటీసీ, నర్సింములు సుధీర్ బండారి, అత్తర్ అహ్మద్, జ్యోతి పండాల మహిళా మోర్చా జిల్లా నాయకురాలు, ప్రేమ్ దాస్ జాషువా స్టడీ ఫొరం, మహేందర్ డి ఎస్ పి జిల్లా అధ్యక్షులు, వరాల్ అరుంధతి సంగం, జైరాజ్, సుధాకర్, శివకుమార్, స్వామిదాస్, యిర్మీయా, ప్రకాష్,దేవదాస్ గుంజెటి, మోజెస్, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫొరం జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సింములు రాయికోటి, ఇజ్రాయెల్ బాబీ, అజయ్, తుల్జారాం,కవేలి కృష్ణ, సుందర్, అనిల్, సుకుమార్, ప్రశాంత్, మధు, సురేష్, జైరాజ్ మాదిగ ,నిర్మల్, టీంకు, మైకేల్, పద్మారావు,సుదీష్, దయానంద్,ప్రభాకర్, ప్రతాప్,శంకర్,లావన్, సందీప్, జాన్సన్, మనోజ్, పవన్, సుదర్శన్, మోహన్, పుటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

• పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్ జులై 7 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామం హరివిల్లు కాలనీ మరియు ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు, ప్రధానంగ సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని అక్కడి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆడుకుంటూ మృత్యువు ఒడిలోకి





**పటాన్ చెరువు, జూలై 7 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం చిట్కుల్ లో విషాదం చోటు చేసుకుంది. ఆడుకుంటుండగా ఫ్యాన్ కి ఉన్న టవల్ చుట్టుకుని తొమ్మిదేళ్ల చిన్నారి మృతి చెందారు. కరెంట్ లేకపోవడంతో ఇంట్లో ఫ్యాన్ కి టవల్ వేసి ఆడుకుంటున్న అక్క, తమ్ముడు ఒక్కసారిగా కరెంట్ రావడంతో ఫ్యాన్ ఆన్ అయి చిన్నారి సహస్ర మెడకు టవల్ చుట్టుకుని మృతి. ఘటన సమయంలో ఇంట్లో తల్లిదండ్రులు లేక పోవడం తో ఎవరూ చూడ లేదు.

# దేవాలయం అభివృద్ధికి కృషి

- త్వరలో వంటశాల షాపింగ్ కాంప్లెక్స్
- కల్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం
- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు, జూలై 7 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ది వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు.. వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం, శాలహారం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమజంట ఆత్మహత్యాయత్నం



**పటాన్ చెరువు, జూలై 7 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లోని బండ్లగూడ బాలాజీ నగర్ లో ప్రేమ జంట వ్యవహారం కలకలం రేపింది. ప్రియురాలు రమ్య అనుమానస్పద మృతి చెందగా ప్రియుడు ఆకుల ప్రవీణ్ పరిస్థితి విషమం గా ఉంది. ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానిక డిగ్రీ చదువుతున్న యువతి రమ్య, గత కొద్దికాలం నుండి ఆకుల ప్రవీణ్ తో ప్రేమలో ఉన్నట్లు సమాచారం. రమ్య మెడపై గాయాలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రియురాలిపై కత్తితో దాడి చేసి అనంతరం ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నాడా, లేదా ఇద్దరు ఆత్మా హత్యకు పాల్పడ్డారా అని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనా స్థలానికి రామ చంద్ర పురం పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.